**శ్రీయుత ప్రధానోపాధ్యాయులు,** తేది : ....................

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,

------------------- వారికి

ఆర్యా,

**విషయము : విద్య - పాఠశాల విద్య - ప్రాధమికోన్నత, ఉన్నత పాఠశాలల్లోని భాషా పండితులకు జరుగుతున్న అన్యాయం - ప్రభుత్వం చూపుతున్ననిర్లక్ష్య వైఖరి- నిరసనగా భాషా పండితుల సహాయ నిరాకరణ (9, 10 తరగతుల బోధన బహిష్కరణ) చేపట్టుట గురించి.**

ప్రాధమికోన్నత, ఉన్నత పాఠశాలల్లోని భాషాపండితుల సమస్యల సాధనకోసం గత 4 సంవత్సరాలుగా రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు, పోరాటాలు చేపట్టినప్పటికీ, ప్రభుత్వం పండితుల సమస్యలు పరిష్కరించకుండా ప్రదర్శిస్తున్న తీవ్ర జాప్యం, నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ రాష్ట్రంలోని ఉన్నత పాఠశాలల్లో వెట్టిచాకిరి చేస్తూ అదనపు తరగతులను బోధిస్తున్న గ్రేడ్-2 భాషా పండితులందరూ తేది 01-12-2012 నుండి ఉన్నత తరగతుల (9, 10 తరగతులు) బోధనకు సహకరించకుండా కేవలం 6, 7, 8 తరగతులకు మాత్రమే బోధన చేయాలని (వేతనానికి, హోదాకు తగిన పని) తేది 10-11-20112న విజయవాడలో జరిగిన రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం చేయడమైనది.

సదరు ప్రత్యక్ష చర్య నోటీసును విద్యాశాఖ సంచాలకులు మరియు ముఖ్య కార్యదర్శి గారికి తేది 20-11-2012న పండిత పరిషత్ రాష్ట్ర బాధ్యులు అందజేసియున్నారు. తేది 24-11-2012న పండిత పరిషత్ జిల్లా బాధ్యులు జిల్లా విద్యాశాఖాధికారికి కూడా నోటీసు అందజేసియున్నారు.

కావున గ్రేడ్-2 భాషా పండితులమైన మేము కూడా పండిత పరిషత్ రాష్ట్ర కార్యవర్గ నిర్ణయం మేరకు డిసెంబరు 1 నుండి 9, 10 తరగతుల బోధనను బహిష్కరించి కేవలం 6, 7, 8 తరగతులకు మాత్రమే బోధన చేయగలమని తమరికి తెలియజేయుచున్నాము.

సదరు విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేయవలసినదిగా కోరుచున్నాము.

ఇట్లు

తమ విధేయులు